సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
ప్రజల అస్త్రం
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 317 పేజీలు: 6 శుక్రవారం 4-4-2025 వెల: 5/రూ -

విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606

# పనులు ఆపేయండి

## కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీం స్టే

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు స్టే.. కేసును సుమోటోగా తీసుకున్న ధర్మాసనం..

వందల ఎకరాల్లో చెట్లను కొట్టేస్తారా? అంత అత్యవసరం ఏమొచ్చింది?

కేంద్ర పర్యావరణ శాఖ అనుమతి తీసుకున్నారా?..అన్న జస్టిస్ గవాయి, జస్టిస్ అగస్టీన్ జార్జి

తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు పనులు నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశం

తమ ఉత్తర్వుల్లో ఉల్లంఘనలు జరిగితే సీఎస్ వ్యక్తిగతంగా బాధ్యత వహించాలని స్పష్టీకరణ

కంచ గచ్చిబౌలి ప్రాంతాన్ని సందర్శించి అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశం.. 16కు వాయిదా



న్యూఢిల్లీ: కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం తీవ్రస్థాయిలో స్పందించింది. తమ తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆ భూముల్లో చేపట్టిన అన్ని రకాల అభివృద్ధి పనులను నిలిపివేయాలంటూ తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. చట్టాన్ని ఎలా మీ చేతుల్లోకి తీసుకుంటారంటూ ప్రశ్నించింది. కేవలం మూడ్రోజుల వ్యవధిలో వంద ఎకరాల్లో చెట్లను కొట్టేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టిన ధర్మాసనం.. ఇది చాలా తీవ్రమైన విషయమని, అంత అత్యవసరం ఏమొచ్చిందంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసింది. కేంద్ర పర్యావరణ శాఖ అనుమతి తీసుకున్నారా? అని ప్రశ్నించింది. భూముల్లో ఎలాంటి పనులు చేపట్టకుండా స్టే విధించింది. తమ ఆదేశాల విషయంలో ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. కంచ గచ్చిబౌలి భూముల అంశాన్ని అమికస్ క్యూరీ పరమేశ్వర్ గురువారం ఉదయం జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టీన్ జార్జి మసీలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కేసును సుమోటోగా

(మిగతా 2వ పేజీలో)

# వైకాపా కుటిల రాజకీయాలపై అప్రమత్తంగా ఉండాలి



## పాస్టర్ ప్రవీణ్ మరణంపై దమారమే ఇందుకు నిదర్శనం

## పల్లె నిద్రతో ప్రజా సమస్యలు గుర్తించండి

అమరావతి,ఏప్రిల్3 : రాజకీయ లబ్ది కోసం బట్టకాల్చి మీద వేసే చర్యలకు వైకాపా దిగుతోందని, ఇలాంటి వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రులను సిఎం చంద్రబాబు హెచ్చరించారు. అలాగే పల్లె నిద్రతో ప్రజల సమస్యలు తెలుసుకోవాలన్నారు. ఇకపోతే పాస్టర్ ప్రవీణ్ మరణం విషయంలో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని వైసీపీ చూస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శించారు. కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో ప్రత్యేకంగా భేటీ అయిన సీఎం.. పలు రాజకీయ అంశాలను ప్రస్తావించారు. ప్రవీణ్ మరణానికి సంబంధించి సీసీ కెమెరాల్లో ఒక్కో అంశం బయటకు వస్తోందన్నారు. ప్రవీణ్ డెత్ మిస్టరీ ఛేదనలో సీసీ కెమెరాలది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. మనం అప్రమత్తంగా లేకుంటే.. బాబాయ్ గొడ్డలి, కోడికత్తి, గులకరాయి తరహాలో అన్నీ మనపైనే వేస్తారని అన్నారు. చేసిన మంచి చెప్పుకోవడానికి ఇబ్బందులు పడుతుంటే లేని నిందలు

(మిగతా 2వ పేజీలో)



## కాకాణికి హైకోర్టులో ఎదురుదెబ్బ

చర్యలు తీసుకోకుండా అడ్డుకోలేమన్న కోర్టు

## ఉరుములు, మెరుపులు... అధిక ఉష్ణోగ్రతలు!

రాష్ట్రంలో భిన్న వాతావరణం

మరో రెండు రోజులు ఇదే పరిస్థితి

రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడి

2లో

## దొంగహామీలతో ప్రజలను మోసం చేశారు

గిరిజనులకు మంత్రి పదవి లేకుండా చేశారు

మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శలు





# కనిగిరి అభివృద్ధికి వరాలజల్లు

## లోకేష్ పర్యటన విజయవంతం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు

## ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి

కనిగి:కనిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించి, కనిగిరిని కనకపట్టణంగా రూపొందించేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ కనిగిరి నియోజకవర్గంలో చేపట్టిన పర్యటన విజయవంతమైన సందర్భంగా ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ, లోకేష్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్రంలో తొలిసారిగా ఏర్పాటు కానున్న రిలయన్స్ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ భూమిపూజ కార్యక్రమానికి

# రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు


## సభలో ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

## సుదీర్ఘ చర్చ అనంతరం ఓటింగ్.. బిల్లు రాజ్యాంగంపై దాడి: సోనియా



న్యూఢిల్లీ,ఏప్రిల్3 : సుదీర్ఘ చర్చ తర్వాత లోక్‌సభలో ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లును కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గురువారం ఎగువసభలో ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభించారు. ఈ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. విపక్షాల ఆరోపణలు, అధికారపక్షం కౌంటర్లతో సభ వాడీవేడిగా సాగింది. అనంతరం ఓటింగ్ పక్రియ నిర్వహించగా. బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు

(మిగతా 2వ పేజీలో)



## పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు ముగిసిన ఇరుపక్షాల వాదనలు

::: తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం ధర్మాసనం



## థాయ్‌లాండ్, శ్రీలంకలో పర్యటన

::: బ్యాంకాక్ చేరుకున్న ప్రధాని మోదీ

# తణుకులో మూడో రోజు ఐటీ అధికారుల దాడులు

తణుకు: తణుకులోని రియల్ ఎస్టేట్ వ్యాపారులపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు మూడో రోజు గురువారం దాడులు కొనసాగించారు. తణుకు పట్టణానికి చెందిన రియల్టర్ కాటూరు లక్ష్మణరావుతోపాటు తణుకు మండలం వేల్పూరు గ్రామానికి చెందిన



# పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు ముగిసిన ఇరుపక్షాల వాదనలు

## ::: తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం ధర్మాసనం

న్యూఢిల్లీ,ఏప్రిల్3 : తెలంగాణలో పార్టీ మారిన పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేల వ్యవహారంపై విచారణ పూర్తయ్యింది. సుప్రీం తీర్పును రిజర్వ్ చేసింది. ఎమ్మెల్యేలు పార్టీ మారిన వ్యవహారంపై గురువారం ఉదయం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఇదే అంశంపై బుధవారం కూడా సుదీర్ఘవిచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. స్పీకర్ తరపున సీనియర్ కౌన్సిల్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. గురువారం స్పీకర్ కార్యదర్శి తరపున సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ కార్యదర్శి తరపున అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించే విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి తీర్పులు లేవని సింఘ్వి తెలిపారు. మణిపూర్ వ్యవహారం పూర్తిగా భిన్నమైనదని, ఆ ఒక్క విషయాన్ని ప్రత్యేకంగా పరిగణించారని అన్నారు. అలాగే రాణా కేసు పూర్తిగా ప్రత్యేకమైనదని, ప్రస్తుత ఆ అంశానికి సరిపోదని సింఘ్వి కోర్టుకు తెలిపారు. దీంతో రాణా కేసులో కోర్టు జోక్యం చేసుకుని అనర్హత విధించిందని జస్టిస్ గవాయ్ తెలిపారు. మీ దృష్టిలో రీజనబుల్ టైమ్ అంటే ఏంటి అని సింఘ్విని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. న్యాయవాదులు ఇలాంటి కేసుల విషయంలో వ్యవహరించే విధానం చాలా ఇబ్బంది కరంగా ఉందన్నారు. సుప్రీంకోర్టుకు వచ్చిన తర్వాత న్యాయవాదుల తీరు పూర్తిగా మారిపోతోందని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఇటీవల సీఎం అసెంబ్లీలో మాట్లాడిన మాటలను కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది మరోసారి ప్రస్తావించారు. తెలంగాణలో ఉప ఎన్నికలు రావని, స్పీకర్ తరపున కూడా చెపుతున్నా అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను న్యాయవాది ప్రస్తావించారు. అసెంబ్లీలో మాట్లాడితే ఏ కోర్టు నుంచి అయినా రక్షణ ఉంటుందని వ్యాఖ్యానించారని న్యాయవాది అన్నారు. దీంతో ముఖ్యమంత్రి కనీసం స్వీయ నియంత్రణ పాటిం చలేరా అని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. గతంలో కూడా ఇలాంటి ఘటనే జరిగిందని, ఆ తర్వాత కూడా ఇలాగే వ్యవహరిస్తే ఎలా అని జస్టిస్ గవాయ్ అన్నారు. దీంతో అభిషేక్ మను సింఘ్వి మాట్లాడుతూ ప్రతిపక్షం నుంచి అంతకు మించిన రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. ఇప్పుడు అవన్నీ అప్రస్తుతం అని ధర్మాసనం పక్కన పెట్టింది. సీఎం మాటలు కోర్టు దిక్కారం కింద తీసుకోవాల్సి వస్తుందని జస్టిస్ గవాయ్ అన్నారు. మేము సంయమనం పాటిస్తున్నామని, మిగతా రెండు వ్యవస్థలు అదే గౌరవంతో ఉండాలని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. స్పీకర్‌కు పిర్యాదు చేసిన తర్వాత కోర్టులో కేసులతో తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని చూసారని సింఘ్వి అన్నారు. సింగిల్ జడ్జి ఇచ్చిన సూచనలను సానుకూలంగా తీసుకుని ఉంటే కేసు ఇక్కడివరకు వచ్చేది కాదని జస్టిస్ గవాయ్ అభిప్రాయపడ్డారు.

### సుప్రీం ఆదేశాలను పాటిస్తాం: మంత్రులు

హైదరాబాద్,ఏప్రిల్3 : సుప్రీంత ఆదేశాల మేరకు నడుచుకుంటామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు కంచ గచ్చిబౌలి భూములపై డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, ఐటీ–, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుల సంయుక్త ప్రకటన చేశారు. కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు కోర్టు ఆదేశాలను పాటిస్తామని తెలిపారు. సర్వోన్నత న్యాయస్థానం కోరిన సమాచారాన్ని గడువులోపు పంపిస్తామని వెల్లడించారు. సుప్రీంకోర్టుపై రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి విశ్వాసం ఉందని.. న్యాయం గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులపై కఠినంగా వ్యవహరించవద్దని అదనపు డీజీ సైబరాబాద్ కమిషనర్లను మంత్రులు ఆదేశించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వం వేలం వేయడాన్ని నిరసిస్తూ విద్యార్థిలోకం నిరసన వ్యక్తం చేస్తుంది. ఈ నేపథ్యంలో కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఐ–ష.. కంచ గచ్చిబౌలి స్థలాల్లో ఎలాంటి పనులు చేయొద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించింది. వెంటనే పనులన్నీ ఆపేయాలని.. హైకోర్ట్ రిజిస్టర్ ఇచ్చిన నివేదికలో చాలా కీలక అంశాలు ఉన్నాయని సుప్రీంకోర్టు తెలిపింది. ప్రభుత్వం నెల రోజుల్లో నిపుణుల కమిటీ–వెయ్యాలని ఆదేశించింది. 6 నెల్లలోపు కమిటీ నివేదిక ఇవ్వాలని సూచించింది.



# వైకాపా కుటిల రాజకీయాలపై అప్రమత్తంగా ఉండాలి

మనపై వేసే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. సోషల్ మీడియాలో మంచి ఉద్దేశంతో పోస్టులు పెడుతుంటే వాటిని వక్రీకరించి చెడు సందేశాలను వ్యాప్తి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నింటిపై అప్రమత్తంగా ఉంటూ కుట్రలను తిప్పికొడదామని మంత్రులకు సీఎం సూచించారు. గత వైసీపీ ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలను ఆప్కాస్ ద్వారా దుర్వినియోగం చేసిందని విమర్శించారు. విచ్చలవిడి నియామకాలతో వ్యవస్థలను నాశనం చేశారన్నారు. ఒక టీటీడీలోనే 4వేల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులున్నారని తెలిపారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు సరైన విధివిధానాలు అవసరమన్నారు. కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి ఔట్ సోర్సింగ్ నియామకాలను సక్రమ పద్ధతికి తీసుకొద్దామని తెలిపారు. స్వర్ణ గ్రామం పేరుతో ఉన్నతాధికారులు పల్లె నిద్ర చేయాలి అని సీఎం ఆదేశించారు. ఉన్నతాధికారులు 3 రోజులు, 2 రాత్రులు పల్లెనిద్ర చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి పల్లెనిద్ర, పల్లె వెలుగు, స్వర్ణ గ్రామం పేర్లు పరిశీలన చేయాలన్నారు. ఇరుగుపొరుగు రాష్ట్రాలతో పోలిస్తే ఏపీ ఇచ్చే సంక్షేమ పథకాలు నాలుగు రెట్లు అధికమని చెప్పుకొచ్చారు. ఇంత చేసి సరైన ప్రచారం చేసుకోలేక పోతున్నాం అని కేబినెట్ అనంతరం సీఎం అన్నట్లు– తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కర్మయోగి–ట్రైనింగ్ ప్రోగ్రామ్‌పై కేబినెట్‌లో చర్చించారు. విజన్ 2047పైన మంత్రులతో చర్చించారు. శాఖలకు స్వయంప్రతిపత్తి కల్పించే దిశగా ఆప్కాస్‌ను ఎలా వినియోగించాలి, ఆప్కాస్ పైన మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు– చేసే యోచనపై క్యాబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించినట్లు– తెలుస్తోంది. ఋషికొండ ప్యాలెస్‌ను వినియోగంలోకి ఎలా తీసుకురావాలి అనే అంశంపై చర్చించాలని తెలిపారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఋషికొండ ప్యాలెస్‌ను సందర్శించి అభిప్రాయలు చెప్పాలని మంత్రులతో ముఖ్యమంత్రి అన్నారు.

# కాకాణికి హైకోర్టులో ఎదురుదెబ్బ

అమరావతి: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి హైకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ తగిలింది.. కాకాణిపై తొందరపాటు– చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయలేమని పేర్కొంది హైకోర్టు.. కాకాణి ముందస్తు బెయిల్, క్వాష్ పిటిషన్లు విచారించిన ఏపీ హైకోర్టు .. తెల్లారాయి అక్రమ రవాణాకి సహకరిచటంతో పాటు ఎస్సీ ఎస్టీ కేసును కాకాణిపై పొదలకూరు పోలీసులు నమోదు చేశారు.. అయితే, కాకాణి పిటిషన్ కు విచారణ అర్హత లేదని వాదించారు అడ్వొకట్ జనరల్.. ఎస్సీ ఎస్టీ కేసులో మొదట స్పెషల్ కోర్టు కి వెళ్ళాలన్న ఏజీ.. కాకాణి నేరుగా హైకోర్టులో పిటిషన్ వేశారని.. ఆ పిటిషన్ కు విచారణ అర్హత లేదని వాదించారు.

# ఉరుములు, మెరుపులు... అధిక ఉష్ణోగ్రతలు!



విశాఖపట్నం: రాష్ట్రంలో గురువారం భిన్న వాతావరణం కనిపించింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. అదే సమయంలో ఎండ ప్రతాపాన్ని చూపించింది. రానున్న రెండు రోజులు కూడా రాష్ట్రంలో ఇదే విధంగా భిన్న వాతావరుణ పరిస్థితులు నెలకొననున్నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ చెప్పారు. ఉత్తర కోస్తాంధ్ర, దానిని ఆనుకుని ఉన్న దక్షిణ ఒడిశా పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఇది సముద్ర మట్టానికి 0.9 కిమీ ఎత్తులో విస్తరించి ఉంది. దీంతో పాటు ఏపీ, తెలంగాణ, కర్ణాటక మీదుగా లోతట్టు ప్రాంతాల్లో గాలుల కలయిక ప్రాంతం ఏర్పడింది. ఈ కారణంగా సముద్రం నుంచి తేమ గాలులను తీసుకువస్తుండటంతో.. అకాల వర్షాల ప్రభావం రాష్ట్రంపై కనిపిస్తోంది. ఉపరితల ఆవర్తనం, గాలుల ప్రభావంతో..శుక్రవారం, శనివారం ఉదయం వరకూ వర్షాలు కురిసే అవకాశాలున్నాయి. రాత్రి సముయంలో రాయలసీమలో పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని విశాఖలోని తుఫాన్ హెచ్చరికల కేంద్రం అధికారులు తెలిపారు. అనంతపురం, కర్నూలు, సత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లో భారీ వర్షాలకు ఆస్కారం ఉందన్నారు. చిత్తూరు, నంద్యాల, వైఎస్సార్ కడప జిల్లాల్లో ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు పడతాయన్నారు. రాయలసీమ, దక్షిణ కోస్తా ప్రాంతాల్లో వానలు ఉంటాయనీ..గంటకు 30%–%40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయన్నారు. ఉత్తరాంధ్ర తీరప్రాంతాల్లో ఎండల తీవ్రత కొనసాగుతుందని చెప్పారు. 5వ తేదీ నుంచి ఎండల తీవ్రత గరిష్టంగా ఉంటుందున్నారు. సాధారణం కంటే 3%–% 5 డిగ్రీలు అధికంగా పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతాయని చెప్పారు.

### తణుకులో మూడో రోజు ఐటీ అధికారుల దాడులు

వైసీపీ నేత నున్నా దుర్గాప్రసాద్ నివాసాలతోపాటు వారి కార్యాలయంపైనా ఏకకాలంలో దాడులు చేపట్టిన విషయం తెలిసిందే. గత ప్రభుత్వ హయాంలో తణుకు మున్సిపల్ పరిధిలోని టీడీఆర్ కుంభకోణం వ్యవహారంలో వీరు ప్రముఖ పాత్ర పోషించినట్లు గతంలో ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే వారి నివాసాలు, కార్యాలయాలపైనా ఏకకాలంలో దాడులు చేస్తున్నట్లు సమాచారం. వీరి వద్ద కీలక పత్రాలు స్వాధీనం చేసుకుని విచారిస్తుండగా గత ప్రభుత్వ హాయంలోనే ఈ వ్యవహారంలో మున్సిపల్ కమిషనర్‌తోపాటు ముగ్గురు టౌన్‌ప్లానింగ్ అధికారులపై ఉన్నతాధికారులు వేటు వేసిన విషయం తెలిసిందే.

# బ్యాంకాక్ చేరుకున్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,ఏప్రిల్3 : ప్రధాని మోడీ బ్యాంకాక్ చేరుకున్నారు. అక్కడ ఘనస్వాగతం లభించింది. రెండు దేశాల పర్యటన కోసం గురువారం బయల్దేరి వెళ్లారు. గురువారం నుంచి థాయ్‌లాండ్, శ్రీలంకలో పర్యటించనున్నారు. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ ఎయిర్‌పోర్టులో దిగగానే మోడీకి ఘనస్వాగతం లభించింది. థాయ్‌లాండ్ అధికారులతో పాటు భారతీయులు భారీ స్వాగతం పలికారు. తొలుత రెండు రోజుల పాటు థాయ్ లాండ్‌లో మోడీ పర్యటించనున్నారు. థాయ్‌లాండ్‌లో 6వ బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావే శంలో మోడీ పాల్గొనన్నారు. పర్యటనలో భాగంగా థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్‌టార్న్ షినవత్రాతో కూడా భేటీ అయి ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. ఇక సాయంత్రం బిమ్‌స్టెక్ సదస్సులో మోడీ పాల్గొంటారు. ఈ సదస్సులో భారత్‌తో పాటు–థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, మయన్మార్, భూటాన్ దేశాల అధినేతలు పాల్గొననున్నారు. ఇక ఈ సదస్సులో సాంకేతిక, ఆర్థిక సహకారంపై చర్చించనున్నారు.

# పనులు ఆపేయండి

తీసుకున్న ధర్మాసనం.. వారాంతం సెలవులను సద్విని యోగం చేసుకుని అధికారులు చెట్లను నరికివేయడంలో తొందరపడ్డారని అభిప్రాయపడింది. తక్షణమే ఆ భూములను సందర్శించి మధ్యాహ్నం 3:30 లోపు మధ్యంతర నివేదిక సమర్పించాలని తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్‌ను ఆదేశించింది. తాము తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు, కంచ గచ్చిబౌలిలో చెట్ల నరికివేతను అనుమతించకూడదని సీఎస్‌ను ఆదేశించింది. హైకోర్టు రిజిస్ట్రార్ నివేదిక అందిన అనంతరం 3.45 గంటలకు విచారణ ప్రారంభించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున న్యాయవాది గౌరవ్ అగర్వాల్, భూముల విషయంలో ఆందోళన చేస్తున్న వారి తరపున సీనియర్ అడ్వకేట్ గోపాల్ శంకరనారాయణ్ వాదనలు వినిపించారు.

**అటవీ ప్రాంతం కాదు: ప్రభుత్వ న్యాయవాది**

కంచ గచ్చిబౌలిలో ప్రస్తుతం పనులు జరుగుతున్న ప్రదేశం అటవీ ప్రాంతం కాదని, 30 సంవత్సరాలుగా ఆ భూమి వివాదంలో ఉందని గౌరవ్ అగర్వాల్ చెప్పారు. అటవీ భూమి అని చెప్పేందుకు ఆధారాలు లేవని అన్నారు. దీంతో.. 'ఒకవేళ అటవీ ప్రాంతం కాకపోయినా చెట్లను నరికేందుకు అనుమతి తీసుకున్నారా? కేవలం 2, 3 రోజుల్లో 100 ఎకరాల్లో చెట్ల నరికివేత తీవ్రమైన అంశం. ఎవరు ఏ స్థాయిలో ఉన్నా చట్టానికి అతీతం కాదు.' అని జస్టిస్ గవాయి వ్యాఖ్యానించారు. మహారాష్ట్రలో చెట్ల నరికివేతపై దాఖలైన పిటిషన్‌పై ఇప్పటికీ విచారణ జరుగుతోందన్నారు. కాగా.. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తున్న విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారని గోపాల్ శంకర నారాయణ్ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు.

**నెలరోజుల్లో నిపుణుల కమిటీ వేయాలి**

చెట్ల నరికివేతపై హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్) సమర్పించిన నివేదికలోని అంశాలపై ధర్మాసనం దిగ్భ్రాంతి వ్యక్తం చేసిసింది. 'పెద్ద సంఖ్యలో చెట్లను నరికివేసి, భారీ యంత్రాలను ఉపయోగించి వందలాది ఎకరాలను అస్తవ్యస్తం చేశారు. ఈ విధ్వంసకాండ వల్ల నెమళ్లు, జింకలు ఈ ప్రాంతం నుంచి పారిపోయినట్లు చూపించే చిత్రాలు నివేదికలో ఉన్నాయి. దీనికి తోడు అక్కడ ఒక చెరువు కూడా స్పష్టంగా కనిపిస్తోంది. ఈ రిపోర్టులో పొందుపర్చిన చిత్రాలను ప్రాథమికంగా పరిశీలిస్తే.. ఈ ప్రాంతం అడవి జంతువుల నివాసానికి అనువుగా ఉంది..' అని ధర్మాసనం పేర్కొంది. అటవీ భూములు గుర్తించడానికి చట్టబద్ధమైన కమిటీలను



ఏర్పాటు చేయకపోతే.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యత తీసుకోవాల్సివస్తుందంటూ..ఓ కేసులో మార్చి 4న ఇచ్చిన ఉత్తర్వుల్లో పేర్కొన్నామని ధర్మాసనం గుర్తుచేసింది. అటవీ భూములను గుర్తించే చట్టబద్ధమైన కసరత్తు ఇంకా ప్రారంభం కానప్పుడు, చెట్లను నరికివేసేందుకు ఉన్న 'అంత ఆందోళనకరమైన ఆవశ్యకత' ఏంటి? అని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ వ్యవహారంలో నెలరోజుల్లో నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించిన ధర్మాసనం.. ఆ కమిటీ ఆరు నెలలల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించింది. అలాగే.. కంచ గచ్చిబౌలి ప్రాంతాన్ని సందర్శించి ఈ నెల 16 లోగా అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. ఆ ప్రాంతంలో చెట్లను తొలగించడం వంటి కార్యకలాపాలను చేట్టపట్టాల్సిన అవసరం ఏంటి? చెట్ల నరికి వేత కోసం అటవీ అధికారుల నుంచి కానీ మరేదైనా స్థానిక చట్టాల కింద కానీ అనుమతులు తీసుకున్నారా? నరికివేసిన చెట్లతో రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది?..' తదితర ప్రశ్నలకు జవాబులివ్వాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఈ నెల 16వ తేదీకి వాయిదా వేసింది.

# రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు

ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంతరాలు వీగిపోయా యి. రాజ్యసభలోనూ దీనిపై చర్చ కోసం 8 గంటలు కేటాయించారు. అవసరమైతే సమయాన్ని పెంచనున్నారు. అనంతరం ఓటింగ్ చేపడతారు. ఎగువ సభలోనూ అధికార ఎన్డీయేకు స్వల్ప ఆధిక్యం ఉండటంతో బిల్లు గట్టెక్కడం లాంఛనమే అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఉభయ సభల్లో ఆమోదం పొందిన అనంతరం రాష్ట్రపతి సంతకంతో ఇది చట్టంగా మారనుంది. లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పొందడంపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంపై నిస్సిగ్గుగా దాడి జరిగిందని అభిప్రాయపడ్డారు. గురువారం రాజ్యసభలోకి వెళ్లే ముందు సోనియాగాంధీ మీడియాతో మాట్లాడారు. సమాజంలో శాశ్వత విభజనను తీసుకొచ్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని.. అందులో భాగంగానే వక్ఫ్ బిల్లును ఆమోదించినట్లు–గా వ్యాఖ్యానించారు. దిగువ సభలో బిల్లును బుల్డోజర్ చేశారని చెప్పారు. అలాగే వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును కూడా రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేందుకే సభలోకి తీసుకొస్తున్నారని సోనియాగాంధీ ధ్వజమెత్తారు. మోడీ నిర్ణయాలు కారణంగా దేశం అగాధంలోకి నెట్టబడుతోందని.. ఈ నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజ్యాంగం కాగితంపైనే ఉంటుంది.. అందుకే దాన్ని బుల్డోజర్ చేయడమే బీజేపీ లక్ష్యమని పేర్కొన్నారు. న్యాయం కోసం ఎంపీలంతా కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇక పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశమే ఇవ్వడం లేదని.. తరచుగా గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించింది. బుధవారం బిల్లుపై పార్లమెంట్‌లో వాడీవేడీగా చర్చ జరిగింది. దాదాపు 12 గంటల పాటు– అధికార–ప్రతిపక్ష సభ్యులు ప్రసంగించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత బిల్లు ఆమోదం కోసం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ఓటింగ్ నిర్వహించారు. బిల్లుకు అనుకూలంగా ఓటింగ్ పడడంతో ఆమోదం పొందింది. బిల్లుకు అనుకూలంగా 282 మంది ఓటు–వేయగా.. 232 మంది సభ్యులు బిల్లును వ్యతిరేకించారు. ఇక గురువారం ఈ బిల్లు రాజ్యసభకు రానుంది. ఇక్కడ కూడా దాదాపు 8 గంటల పాటు–చర్చ జరగనుంది.

# కనిగిరి అభివృద్ధికి వరాలజల్లు

నారా లోకేష్ హాజరైనందుకు మాత్రమే కాకుండా, కనిగిరిని గుండెల్లో పెట్టుకుని అభివృద్ధి చేస్తానని ప్రకటించినందుకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్లాంట్ మాత్రమే కాకుండా మరో 50 బయో గ్యాస్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని రిలయన్స్ సంస్థ ప్రకటించడం కనిగిరికి లభించిన మరో గొప్ప అవకాశమని ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా రిలయన్స్ సంస్థకు కూడా ధన్యవాదాలు తెలిపారు.అలాగే, ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న నడికుడి–శ్రీకాళహస్తి రైల్వే మార్గాన్ని పూర్తి చేసి ఆగస్టు నెలలో ప్రారంభిస్తామని, గత పదేళ్లుగా ట్రిపుల్ ఐటీ ప్రకటనలకే పరిమితం చేశారు. కనిగిరిలో ట్రిపుల్ ఐటి కోసం తిరిగి కనిగిరికి వస్తానని లోకేష్ ఇచ్చిన హామీపై ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామన్న లోకేష్ ప్రకటనను స్వాగతిస్తూ, ఈ పర్యటనను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన



అధికారులకు కూడా కృతజ్ఞతలు తెలిపారు. కేవలం 10 రోజుల వ్యవధిలోనే అన్ని ఏర్పాట్లను సమర్ధవంతంగా పూర్తి చేసిన వారి కృషిని ఆయన ప్రశంసించారు. అటవీ ప్రాంతంలో జరిగిన బయో గ్యాస్ ప్లాంట్ భూమిపూజ కార్యక్రమానికి భారీ సంఖ్యలో హాజరైన టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, రైతులు ప్రజలకు ఎమ్మెల్యే హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కనిగిరి అభివృద్ధికి ఈ పర్యటన ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

3
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
శుక్రవారం 4-4-2025



# ఘనంగా బిఆర్ ఆక్స్ఫర్డ్ పాఠశాల 11వ వార్షిక వేడుకలు




కందుకూరు అస్త్రం ప్రతినిధి : కందుకూరు పట్టణంలోని బిఆర్ ఆక్స్ఫర్డ్ ఒలంపియాడ్ పాఠశాలలో 11వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. పామూరు రోడ్ లోని పాఠశాల క్రీడా మైదానంలో ఘనంగా నిర్వహించారు. క్రీడా మైదానం అంతా ఫ్లడ్ లైట్ల వెలుగుల కాంతులతో నిండి పోయి ఒక ప్రత్యేకతను సృష్టించాయి. అంగరంగ వైభవంగా విద్యార్థులు, తల్లిదండ్రులు సుమారు 5 వేల మందికి పైగా హాజరైన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ప్రముఖ సినీ నటులు, మోటివేటర్ కె.వి ప్రదీప్ జెసి సరస్వతి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు విద్యార్థులకు,తల్లిదండ్రులకి, ఉపాధ్యాయులకు విలువైన సూచనలు,సలహాలు వివరించారు .విద్యార్థినీ,విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు , కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి. బాల భాస్కరరావు,బి. నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్,డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్,ఇంటర్ కాలేజ్ ప్రిన్సిపాల్స్, కనిగిరి స్కూల్,కాలేజ్ లకు సంబంధిత డైరెక్టర్, ప్రిన్సిపాల్,విద్యార్థినీ,విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ యాజమాన్యం భోజనాలు ఏర్పాటు చేశారు.



# నూతన గృహప్రవేశకార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి

గుడ్లూరు అస్త్రం ప్రతినిధి : గుడ్లూరు మండలం తెట్టు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు షేక్ సుల్తాన్ భాష నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుల్తాన్ భాషా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే స్వాగతం పలికారు.ముందుగా తెట్టు గ్రామంలోని శ్రీశ్రీశ్రీ సయ్యద్ సుల్తాన్ బీబీ అమ్మవారి దర్గాలో నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంధువులు అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పొన్నలూరు స్టేషన్ ను ఆకస్మితంగా తనిఖీ చేసిన ఎస్పీ

## ఎస్పీని కలిసిన సర్పంచ్, టిడిపి నేతలు



పొన్నలూరు అస్త్రం ప్రతినిధి : మండలం పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ ను గురువారం జిల్లా ఎస్పీ దామోదర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్లో కేసుల వివరాలు స్టేషన్ పరిధిలో పరిస్థితులు సిబ్బంది విధినిర్మాణపై ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అగ్రహారం సర్పంచ్ చిన్న మస్తాన్, టిడిపి నేతలు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలో శాంతిభద్రతలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రశాంతమైన మండలంగా ఉండేలా చూడాలని వారు కోరారు.

# ట్రాక్టర్ లారీ ఢీ ఇరువురికి స్వల్ప గాయాలు

నాగులప్పలపాడు అస్త్రం ప్రతినిధి : ట్రాక్టర్ లారీ ఢీకొన్న సంఘటనలో ఇరువురికి స్వల్ప గాయాలయ్యాయి.ప్రకాశం జిల్లా నాగులప్పలపాడు మండలం మద్దిరాలపాడు వద్ద 216 రహదారిపై వరి ధాన్యం లోడుతో వెళుతున్న ట్రాక్టర్ ను లారీ ఢీ కొట్టింది. దీంతో ట్రాక్టర్ ట్రక్కు లో దాన్యం బస్తాల పై కూర్చున్న తిమ్మసముద్రం గ్రామానికి చెందిన ఐ అంకమ్మరావు, డి వంశీ లకు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని వెంటనే 108 అంబులెన్స్ పై ఆసుపత్రికి తరలించారు. సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





# ప్రకృతి వ్యవసాయం సంపూర్ణ ఆరోగ్య దాయకం

## వ్యవసాయ అధికారిని పావని




సంతనూతలపాడు అస్త్రం ప్రతినిధి: ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయాన్ని ఆచరిస్తే ఒకపక్క ఖర్చు తక్కువ మరొక పక్కా నాణ్యమైన అధిక దిగుబడులు లభిస్తాయని సంతనూతలపాడు మండల వ్యవసాయ అధికారిని పి. పావని కోరారు.సంతనూతలపాడు లోని వెలుగు కార్యాలయంలో గురువారం ముగిసిన మైనంపాడు క్లస్టర్ వివో ఏ. లు, ఎన్నుమురేటర్స్, గ్రామాల వ్యవసాయ సహాయకులు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జీవనోపాదుల ప్రణాళిక శిక్షణ తరగతుల కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మండల వెలుగు ఏపిఎం. టి. బాబురావు అధ్యక్షత వహించారు. దీనిపై రైతులను మరింతగా చైతన్య పరచాలని ఏవో. పావని పేర్కొన్నారు. అంతేకాకుండా అధికంగా ఎరువులు పురుగు మందులను వాడరాదు అన్నారు. సేంద్రియ ఎరువులను వాడాలన్నారు. తద్వారా ఆరోగ్య సంరక్షణ కలుగును అని తెలిపారు. జీవనోపాదుల ప్రణాళిక సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని మండల వెలుగు ఏపీఎం. టి బాబురావు కోరారు. ఎస్ హెచ్ జి సభ్యుల నుండి దీనికి సంబంధించి రుణ అవసరాల ప్రణాళికను కొత్త మొబైల్లో ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. వివో ఏ లు, ఎన్నుము రేటర్స్ ఈ సర్వే ని పగడ్బందీగా నిర్వహించాలని ఏపీఎం.బాబురావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ రజిత, ప్రకృతి వ్యవసాయం మండల యూనిట్ ఇంచార్జ్ శేషమ్మ, సీఆర్పీలు నాగలక్ష్మి, రేణుక,, ఏ ఈ ఓ లు.సుబ్బారెడ్డి, వెంకట్రావు, సి సి లు. రామాంజనేయులు, చెంచులక్ష్మి, సిహెచ్.శ్రీనివాసులు, వి. శ్రీనివాసులు, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు పి.మేరి మ్మ, కార్యదర్శి కే. పద్మావతి, ఎన్నిమరేటర్స్, వివో ఏ లు, గ్రామాల వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# నిందితునికి రెండున్నరేళ్ల జైలు శిక్ష 5500 జరిమానా ?

చీమకుర్తి అస్త్రం ప్రతినిధి: చీమకుర్తి మండల పరిధిలో చీమకుర్తి పట్టణం, చీమకుర్తి గంగవరం రోడ్, రచ్చుమిట్ట సెంటరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ముద్దాయికి 2 సంవత్సరముల 3 నెలలు జైలుశిక్ష , రూ.5,500/-లు జరిమానా స్పెషల్ జే ఎఫ్ సిఎం ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి ఎస్ కోమలవల్లి తెలిపారు. నిందితులకు శిక్ష పడటంలో సమర్ధవంతముగా విధులు నిర్వహించిన పోలీసు అధికారులను సిబ్బందిని ప్రకాశం జిల్లా యస్.పి. ఎ.ఆర్.దామోదర్, ప్రత్యేకంగా అభినందించారు. సంఘటన సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.గంగవరం రోడ్, రచ్చుమిట్ట సెంటర్ వద్ద తేదీ 08.06.2019 రాత్రి షుమారు 07:30 గంటల ప్రాంతములో మృతులు అయిన 1.మందా రాకేష్ 2. మట్టిగుంట రాకేష్, 3. ఆత్మకూరి మహేష్ లు ఏపీ 16 బి వి 0368 మోటార్ సైకిల్ లో పెట్రోలు నింపుకుని చిమకుర్తి పట్టణానికి తిరిగి వస్తుండగా, గంగవరం రోడ్డులోని రచమిట్ట సెంటర్ సమీపంలోకి చేరుకున్నప్పుడు, టి ఎన్ 57 జేడ్ 7117 లారీ డ్రైవర్ వారి వెనుక నుండి వచ్చి, తన లారీని అతి వేగంగా, అజాగ్రత్తగా నడిపి, మృతులు ఉన్న మోటార్ సైకిల్ను ఢీకొట్టాడు. దీని కారణంగా మృతులు ఉన్న మోటారు సైకిల్ సిసి రోడ్డుపై పడిపోవడంతో, రక్త గాయాలు అయి ముగ్గురు మరణించారు. 08.06.2019 ఫిర్యాదుదారుడు పాత్ర నాగరాజు వయస్సు (38), కులం ఎస్సీ మాదిగ, క్రిస్టియన్ పాలెం, చిమకుర్తి పట్టణం ఇచ్చిన ఫిర్యాదు మేరకు చీమకుర్తి పోలీస్ స్టేషన్ నందు 137/2019 యూ/ఎడ్ 304(ఏ) ఐపీసీ గా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా తదుపరి విచారణ అనంతరం అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే. శ్రావణ్ కుమార్ ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. పోలీస్ సిబ్బంద్ సాక్షులను కోర్ట్ లో సమయానుసారం హాజరు పరుస్తూ ప్రకాశం జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో పటిష్టమైన గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా సమర్థవంతంగా విచారణ నడిపి సరైన సాక్ష్యాధారాలతో నిందితునీ పై నేరనిరూపణ చేసినందున తేది 03.04.2025 న గౌరవ ఒంగోలు ప్రత్యేక జె ఎఫ్ సి ఎం ఎక్సైజ్ కోర్టు జడ్జి ఎస్ కోమలవల్లి గారు నిందితునుకు 2 సంవత్సరాల 3 నెలలు జైలు శిక్ష మరియు 5,500/-లు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. సదరు కేసులో సరైన సాక్ష్యాధారాలు కోర్ట్ లో ప్రవేశపెట్టి సమర్థవంతంగా ట్రయల్ మానిటరింగ్ చేసి నిందితుడు శిక్షించబడటంలో క్రియాశీలక పాత్ర పోషించిన పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని ప్రకాశం జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.

# అంబేద్కర్ సేవా రత్న అవార్డు గ్రహీత కాటపల్లికి ఆత్మీయ సత్కారం

దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : ఉమ్మడి విశాఖ, అనకాపల్లి జిల్లాలోని దేవరాపల్లికి చెందిన కాటపల్లి అప్పారావు రాష్ట్ర స్థాయి అంబేద్కర్ సేవా రత్న అవార్డు అందుకోవడం పట్ల టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి చింతా సాంబమూర్తి, తెలుగు రైతు ఆర్గనైజింగ్ కార్యదర్శి కడిమి నాగేశ్వరరావు, మండల గిరిజన సంఘం నాయకులు శెట్టి మంగరాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం కాటపల్లి అప్పారావును శాలువుతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత, బహుజన ఉద్యమాన్ని, హక్కులను కాపాడే విధంగా మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఇంకా అనేక అవార్డులు, పదవులు అలంకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పాల సంఘం అధ్యక్షుడు విడుదల సత్యారావు, స్థానిక దళిత నాయకులు కంచిమాల అప్పారావు, సబ్బవరపు కొండలరావు, ఉల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
4
# అస్త్రం
ప్రజల
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం 4-4-2025



## 'ప్లాస్టిక్' వాడకం.. పర్యావరణానికి పెనుప్రమాదం

**కొయ్యూరు అస్త్రం ప్రతినిధి :** ప్లాస్టిక్ వాడకంపై జరుగు అనర్థాలపై అల్లూరి జిల్లా కొయ్యూరు మండల కేంద్రంలో గ్రామ సచివాలయ సిబ్బంది ప్రచారం చేశారు.పర్యావరణానికి పెను ప్రమాదం పొంచి ఉండే ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతి ఒక్కరూ మానుకోవాలని, లేదంటే పర్యావరణానికి పెను ప్రమాదం తప్పదని మండల కేంద్రంలో సర్పంచ్ పీట సింహాచలం నేతృత్వంలో రాజేంద్రపాలెం గ్రామ సచివాలయ సిబ్బంది ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా బుధవారం వి. అర్. ఒ. సత్యనారాయణ, వెల్ఫేర్ అసిస్టెంట్ రాజబాబు, మహిళాపోలీస్ భవాని, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాగసుధ, తదితర సిబ్బంది రాజేంద్రపాలెం లోని దుకాణాల వద్దకు వెళ్లి ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని, ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కోవాలని సూచించారు. ప్లాస్టిక్ వాడటం వలన కలిగే అనర్థాలను అందరూ గుర్తించాలన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలను అతిక్రమించి ప్లాస్టిక్ వినియోగిస్తున్న వ్యాపారులపై జరిమానాలు తప్పవని హెచ్చరించారు.

## మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం




అనంతగిరి, అస్త్రం ప్రతినిధి : అల్లూరి జిల్లా, అనంతగిరి మండలం పరిధిలో గల జీనబాడు పంచాయతీకి చెందిన కొండ శిఖర గ్రామలైన బొడ్డగుమ్మి నుండి సరియా-మాకనపల్లి మీదుగా దయార్తి గ్రామాలను కలుపుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు మంజూరయ్యిందని జీనబాడు పంచాయతీ కార్యదర్శి జి. సంతోషి నళిని తెలిపారు.అందులో భాగంగా పంచాయతీ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ స్థానికులు సహకారంతో కొలతలు తీయడం జరిగిందని వాటి వివరాల నివేదికను సంబందించిన శాఖకు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి. సంతోషి నళిని, సచివాలయ ఇంజనీర్ అసిస్టెంట్,సాయి కృష్ణ, మాజీ ఎంపీటీసీ ఎస్. గంగునాయుడు,ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## త్రాగునిటీ ఏద్దడికి నివారణకు ప్రణాళిక

### సమస్యాత్మక గ్రామల్లో పరిష్కారానికి చర్యలు

### కార్యదర్శి సంతోషి నళిని



అనంతగిరి, అస్త్రం ప్రతినిధి : అల్లూరి జిల్లా,అనంతగిరి మండలం,జీనబాడు పంచాయతీ పరిధిలో గ్రామాలకు వేసవి దృష్టిలో ఉంచుకోని ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు పంచాయతీ కార్యదర్శి జి. సంతోషి నళిని తెలిపారు. అందులో భాగంగా పంచాయతీ పరిధిలో గల అన్ని గ్రామాలలో త్రాగునీటి సమస్య పరిష్కరించుటకు ఆర్ డబ్ల్యు ఎస్,ఏఈ గౌతమ్ తో మాట్లాడి తగు చర్యలపై ప్రణాళిక చేయడం జరిగిందన్నారు, గురువారం ఆర్ డబ్ల్యూ ఎస్, ఏఈ గౌతమ్ తో కలసి మాకనపల్లి గ్రామం లో నెలకొన్న త్రాగునిటీ సమస్య ను చూపించి వివరాలు అందజేశామన్నారు,ఈ కార్యక్రమంలో ఇంజనీర్ అసిస్టెంట్ సాయి కృష్ణ, మాజీ ఎంపీటీసీ ఎస్. గంగునాయుడు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# బుచ్చయ్య పేటలో ఫ్లెక్సీ వివాదం!

### హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఫోటో ఫ్లెక్సీ పై వేయరా !

### అనకాపల్లి టిడిపి పార్టీ జిల్లా అధ్యక్షుని ఫోటో వేయరా !

### సూపర్ ఎమ్మెల్యే కు అంత ప్రాధాన్యతా!






బుచ్చయ్యపేట అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో : అనకాపల్లి జిల్లా చోడవరం నియోజవర్గం బుచ్చియపేట మండలంలో జరిగిన ప్రజా దర్బార్ లో ఫ్లెక్సీ వివాదం చెలరేగింది.అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ భత్తుల తాతయ్య బాబు ఫోటో లేకపోవడంతో వివాదం ముదిరింది.అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట లో బీసీ కార్పొరేషన్ లోన్ జరిగే ప్రజాదర్బార్ లో కార్పొరేషన్ చైర్మన్ ఒక జిల్లా అధ్యక్షుని ఫోటో లేకుండా చేయడం చూస్తుంటే మండలంలో జిల్లా అధ్యక్షునికి చైర్మన్ కు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో అర్థమవుతుందని ఒక వర్గం మండిపడింది.బత్తుల తాతయ్య ఫోటోలు ఫ్లెక్సీలలో లేకపోతే ప్రజా దర్బార్ మీటింగ్ బాయ్ కట్ చేస్తామని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు.సూపర్ ఎమ్మెల్యేగా బుచ్చయ్య పేట మండలంలో గేదెల సత్యనారాయణ పలు కార్యక్రమాలు చేస్తున్నారని, సీనియర్ కార్యకర్తలను, పట్టించుకోవడంలేదని ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని కార్యకర్తలను ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కష్టకాలంలో కష్టపడిన కార్యకర్తలను తొక్కేస్తున్నారని, వలస వచ్చిన నేతలకు ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు.వైసీపీ పార్టీ నుంచి వచ్చిన నాయకులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని టిడిపి కార్యకర్తలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని గొడవని సద్దు పరచి సంఘటనపై

పూర్తి స్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకుంటామని బుచ్చయ్యపేట ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు కార్యకర్తలకు చెప్పి వివాదాన్ని సద్దుమణిగించారు.

# మే 4 నుండి 6 వరకు శ్రీ మత్స్య మాడుగులమ్మ జాతర



జి మాడుగుల అస్త్రం ప్రతినిది: మన్యం ప్రజల ఆరాధ్య దైవం భక్తులు కోర్కెలను తీర్చే కొంగు బంగారం అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండల కేంద్రంలో గంతకొండ పై వెలసిన శ్రీ మత్స్య మాడుగులమ్మ తల్లి జాతర మహోత్సవాలు ను ఈ ఏడాది మే 4 నుండి 6 వరకు అతి వైభవంగా నిర్వహించుటకు గురువారం వేద పండితులు శర్మ ముహూర్తం ఖరారు చేసిన నేపథ్యంలో ఉదయం స్థానిక శ్రీ మాడుగులమ్మ ఆలయం వద్ద గ్రామ పెద్దలు సమక్షంలో ఉత్సవ కమిటీని ప్రకటించారు. ఇందులో భాగంగానే జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీని అందరి సమక్షంలోనే ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులుగా మత్యరాస బాలరాజు, ఎం. మణికుమారి,వరహాల రాజు,ఎం.వెంకటలక్ష్మి, కిముడు రాంబాబు, ఎం.విజయ కుమారి,, వరహాలమ్మ, , ఎం మత్స్య రాజు మాస్టారు ,ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా ఎం రామరాజు, ప్రధాన కార్యదర్శిగా గసాడి రెడ్డిబాబు,ఉపాధ్యక్షులుగా .నాగరాజు,ఎం.వి.జి.రాజు, ఎం సింహాచలం రాజు ఎం లక్ష్మీపతి రాజు. కిముడు సింహాచలం, కోశాధికారిగా ఎం మత్స్యరాజు( ఎస్ ఎస్ ఎఫ్) సహాయ కోశాధికారిగా వడ్డాది శ్రీనివాసరావు, గౌరవ సలహాదారులుగా ఎం భగవాన్ రాజు, కే కోటేశ్వరరావు, ఎం సత్యనారాయణ రాజు,ఎం.గణేష్ రాజు,ఎం.చిన్న.(వెంకట రాజు) కే ప్రదీప్ చందు, అరుణ్ కుమార్, సాక్షి వెంకటరమణ,,టి. సత్యనారాయణ, జ్యోతి కొండబాబు అమీర్ జాన్ కే శ్రీను, శేఖర్, గుప్తా, గొర్లి గణేష్ ,డి.ఈశ్వరరావు, మల్ల గిరిధర్ సాయి ,వంతల గణపతి, కిముడు కళ్యాణం, కొండబాబు, వానపల్లి జగదీష్, కొమ్మోజి సత్తిబాబు, ప్రచార కమిటీ ఎస్. కోటేశ్వరరావు, ఆలయ అలంకరణ ఉమా సత్తిబాబు,తో ఎస్ కే రెహమాన్ మాజీ సర్పంచ్, 30 మంది కార్యవర్గ సభ్యులు గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు,కార్యదర్శిలు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను గ్రామస్తులు, పెద్దలు సహకారాన్ని తీసుకొని భారీ ఎత్తున నిర్వహిస్తామని వారన్నారు. ఈ ఉత్సవాలు విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోఎం.వి.జి.రాజు,మత్స్యరాసమత్స్యరాజు, ,సింహాచలం రాజు, అర్జున్ రావు వాన పల్లి కృష్ణ, వేణుబాబు, ధర్మారావు, ,గ్రామస్థులు,ఉద్యోగులు,వ్యాపారులు, యువకులు పాల్గొన్నారు.

**ఉత్సవ కమిటీ యూత్ అధ్యక్ష కార్యదర్శులుగా..:** అధ్యక్షులుగా ఎం నారాయణ రాజు కార్యదర్శిగా ఎన్ రామకృష్ణంరాజు. కె.వి,కూడా విజయ్, వెంకట్, చిన్న రాజు, గోపాల రాజు, భార్గవ రాజు, కూర్మరాజు,రైతురాజు,నాయుడు, రాహుల్ రామకృష్ణ, విక్రమ్ పవన్ కళ్యాణ్,తో పాటు మరో 20 మందిని యూత్ సభ్యులుగా ఎన్నుకున్నారు.

# ప్రకృతి వ్యవసాయం పై వ్యవసాయ అనుబంధ శాఖల సమన్వయ సమావేశం



ముంచంగిపుట్టు అస్త్రం ప్రతినిధి: ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఆరోగ్య వంతమైన ఆహారోత్పత్తికి ప్రకృతి వ్యవసాయం ఒక్కటే శరణ్యం. ప్రస్తుతం నెలకొన్న సామాజిక అంశాలను పరిశీలిస్తే ఎక్కడ చూసినా కాలుష్యం, కల్తీ. దీనికి తోడు పంటలు పండించే రైతు అధిక దిగుబడులు తద్వారా ఆదాయం సాధించాలనే తపనలో రసాయనాలు ఉపయోగించి వ్యవసాయం చేయటం వల్ల జరిగే అనర్థాలు జరుగుతున్నాయని,దీనిని దృష్టిలో ఉంచుకుని ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయంను (ఏపీ సీఎం ఎఫ్) విస్తృత స్థాయిలో చేపట్టాలని గుర్తించడమైనది. జిల్లా కలెక్టర్ వారి ఆదేశములు మేరకు 2028 నాటికి పాడేరు డివిజన్ లోని రైతులు అందరూ రసాయన ఎరువులు, రసాయన కీటక నాశక మందులు వాడని పంటలు పండించి నూరు శాతం ప్రకృతి వ్యవసాయం లక్ష్యంగా మండలం లోని వ్యవసాయ అనుబంధ శాఖలు కలసి ఈ నెల 15 నాటికి ప్రణాళిక సిద్ధం చేయాలని సమాయత్తమవుతున్నామన్నారుఅందులో భాగంగా గురువారం జిల్లా వ్యవసాయ అధికారి సేవియర్ నందు, జిల్లా ప్రకృతి వ్యవసాయం మేనేజర్ భాస్కర రావు ,ఏపీ ఎంఐపి పిడి రహీమ్ ఆధ్వర్యలో ప్రత్యేక అధ్యక్షులు మండల తహసీల్దార్, చైర్మన్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి సమక్షంలో స్థానిక వెలుగు సమాఖ్య కార్యాలం లో మండల వ్యవసాయ అధికారి ముంచింగి పుట్టు అన్ని శాఖల అధికారులు తో సమన్వయ సమ్మేళనం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజల ఆరోగ్యం పోషణ దృష్టి లో ఉంచుకొని ఆరోగ్యకర పంటలు పండించే విధంగా కార్యాచరణ అమలు చేయాలి అని దీనికి సంబంధించిన ఉద్యాన, పశుసంవర్ధక, ఉపాధిహామీ, వెలుగు సిబ్బంది, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, కాఫీ బోర్డు, సూక్ష్మ నీటి పారుదల శాఖ ప్రకృతి వ్యవసాయం సిబ్బంది పంచాయతీ ల వారీగా వారి యాక్షన్ ప్లాన్ 15 నాటికి తయారు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా 32 విత్తనాలు తొలకరి వర్షాలు కురిసే ముందు చెల్లించేందుకు అవి ఎలా తయారు చేయాలో చేసి జిల్లా అధికారులు చూపించారు.ఈ కార్యక్రమానికి మండల డిప్యూటీ తహసీల్దార్ , మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఎస్ ఎమ్ ఐ డి ఇ, వెలుగు ఏపిఎం, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో, ఏపీ సీఎం అఫ్ మండల ఇంచార్జి, వెలుగు వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, కాఫీ బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

5
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం 4-4-2025

# ద్విచక్రవాహన ప్రమాదంలో గిరిజన యువకుడు మృతి

**అతివేగమే ప్రమాదానికి కారణం**

**జీ.కే విధి సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్.**

జీ.కే వీధి అస్త్రం ప్రతినిధి : మండలంలో ద్విచక్ర వాహనం బోల్తా పడి గిరిజన యువకుడు మృతి చెందాడు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.జీ.కే వీధి మండలం దేవరపల్లి పంచాయతీ కోడి సింగి గ్రామానికి చెందిన కంకిపాటి భోదేశ్వరరావు (32) సొంత పనులపై గురువారం ఇంటి నుంచి బయటికి ద్విచక్ర వాహనం వెల్లారు.పనులు ముగించుకొని తిరిగి ఆయన ఇంటికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా లక్కవరపేట దేవరాపల్లి రహదారి మధ్యలో బైకు అదుపుతప్పి బోల్తా కొట్టడంతో తలకి బలమైన గాయం తగిలి సంఘటన ప్రదేశంలో భుదవారం రాత్రి 10:30 కు కంకిపాడు భోదేశ్వరరావు మృత్యువాత గురయ్యారు.సంఘటన జరిగినప్పుడు ఎవరు అటువైపు నుంచి వెళ్లకపోవడంతో సంఘటన జరిగినట్లు వారి కుటుంబ సభ్యులకి గాని ఇతరులకు గాని తెలియ రాలేదు. గురువారం ఉదయం అదే రహదారి గుండా వెళ్తున్న వ్యక్తులు సంఘటన జరిగినట్లు గుర్తించి వారి కుటుంబ సభ్యులు సమాచారం ఇచ్చారు.వెంటనే కుటుంబ సభ్యులు బంధువులు హుటా హుటీన సంఘటన ప్రదేశం చేరుకొని పరిశీలించగా ద్విచక్ర వాహనం నుజ్జునుజ్జై బోదేశ్వరరావు మృతి చెందినట్లు గుర్తించారు. వెంటనే జీ.కే వీధి పోలీసులకి సమాచారం చేరవేశారు.ఈ క్రమంలో సీఐ వరప్రసాద్ సిబ్బంది



సంఘటన జరిగిన ప్రదేశానికి చేరుకొని బైకు బోల్తా కొట్టిన తీరును క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా సిఐ వరప్రసాద్ విలేకరులతో మాట్లాడుతూ అతివేగంగా ద్విచక్ర వాహనం నడపడం వల్లే ప్రధానంగా ప్రమాదానికి కారణమని పేర్కొన్నారు. బోదేశ్వరరావుకి భార్య 3 పిల్లలు ఉన్నారని నిరుపేద కుటుంబానికి చెందిన వారన్నారు.కుటుంబ సభ్యులు కేసు నమోదు చేయొద్దని చెప్పినప్పటికీ నిబంధనులు ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహానికి ప్రజా ప్రతినిధులు సమక్షంలో పంచనామా చేసి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు. సంఘటన జరిగిన ప్రదేశానికి



40 మీటర్లు ముందు నుంచే వాహనం కంట్రోల్ తప్పి బోల్తా కొట్టిందని దీంతో బైక్ పై ప్రయాణిస్తున్న భోదేశ్వరరావు సంఘటన ప్రదేశం నుంచి 40 మీటర్ల దూరం తూలి పడి తలకి బలమైన గాయం కావడంతో సంఘటన ప్రదేశంలోనే మృత్యువాత గురయ్యారని పేర్కొన్నారు. బీద కుటుంబం కావడంతో పోలీసు నుంచి అంత్యక్రియ నిమిత్తం కొంత ఆర్థిక సహాయాన్ని అందజేసేమన్నారు. అదేవిధంగా లకవరపేట సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్,మాజీ ఎంపీటీసీ కంకిపాటి రామారావులకు అంత్యక్రియలు నిమిత్తం ఆర్థిక సహాయం చేయాలని సూచించామని ఆయన తెలిపారు.

# పీఎం జన్ మన్ గృహాలు ఎందుకు నిర్మాణం కావడం లేదు?

**జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర**

**రహదారి సౌకర్యాలు లేకేనని తేల్చిన అధికారులు**

**నిబంధనలను సడలించాలన్న సుభద్ర**

ముంచింగి పుట్టు అస్త్రం ప్రతినిధి: పీఎం జన్ మన్ పథకంలో 5 వేలకు పైబడి గృహాలు మంజూరైతే ఇప్పటివరకు 2000 మాత్రమే పనుల ప్రారంభించడాన్ని ఏమనుకోవాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధికారులను నిలదీశారు. ముంచంగిపుట్టు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జన్ మన్ పథకం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, తాగునీటి సమస్య, పెన్షన్లు, గ్రామ సచివాలయాలను క్లస్టర్ గా మార్చే అంశంపై సమక్షించారు. పీఎం జన్ మన్ పథకం కింద 5,361 ఇళ్లు మంజూరు అయితే కేవలం రెండువేల ఇళ్లు మాత్రమే పనులు ప్రారంభం అవడం ఏమిటని ఆమె అధికారులను నిలదీశారు. గ్రామాలలో గృహాల నిర్మాణానికి గిరిజనులు ఆసక్తిగా ఉన్న ఇంటి నిర్మాణానికి అవసరమైన సామాగ్రి చేరేందుకు మార్గాల లేకే నిర్మాణాల ప్రారంభం కాలేదని తేల్చి చెప్పారు. వేసవి ఎద్దడి కారణంగా గిరిజన గ్రామాల్లో ఎక్కడ కూడ తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు



తీసుకోవాలని అధికారులకు ఆమె ఆదేశించారు.

నిబంధనలు సడలించండి

గిరిజన ప్రాంతంలో చాలా పల్లెలకు నడిచి వెళ్లేందుకు రహదారి సౌకర్యం కూడా లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపేందుకు ఇదే సాక్ష్యం అన్నారు. 5,361 ఇళ్లు పీఎం జన్ మన్ పథకం కింద మంజూరైన ఇప్పటి వరకు 3 వేలకు పైబడి ఇళ్ల నిర్మాణాల ప్రారంభం కాలేదంటే దానికి కారణం ఆయా గ్రామాలకు రహదారి సౌకర్యం లేకపోవడం వలననే తెలిపారు. ఈ పథకంలో 100 నివాస గృహాలు ఉంటే తప్ప రహదారి సౌకర్యం వేసే పరిస్థితి లేదని గిరిజన పల్లెల్లో 50 గృహాల కంటే తక్కువగా ఉన్న పల్లెలు ఎక్కువగా ఉన్నాయని ఈ పరిస్థితుల్లో ఆ నిబంధనలను సడలించాలని ఆమె కోరారు. ప్రభుత్వం దీనిపై సమీక్షించి కనీసం 50 గృహాలు ఉన్న గ్రామాల కైనా పిఎం జన్ మన్ పథకం కింద రహదారి సౌకర్యం మొదట కల్పిస్తే తర్వాత ప్రతి ఆదివాసి గృహాలు నిర్మించుకుంటారని తెలిపారు. ప్రతి గ్రామానికి అత్యవసరంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో భాగంగా రహదారి సౌకర్యం కల్పించడమే ప్రథమ ప్రాధాన్యంగా చేసుకొని ప్రభుత్వం ముందుకు నడవాల్సిన అవసరం ఉందన్నారు.

# ఫిర్యాదుల పట్ల సత్వర న్యాయం చేయాలి

**ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా వ్యవహరించండి**

**పొన్నలూరు కొండేపి పోలీస్ స్టేషన్ ల తనిఖీ**

**ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్**

పొన్నలూరు అస్త్రం ప్రతినిధి : పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి పొన్నలూరు , కొండేపి పోలీస్ స్టేషన్ లను గురువారం జిల్లా ఎస్పీ తనిఖీ చేసారు. ఈ తనిఖీలలో భాగంగా స్టేషన్ పరిసరాలు, వివిధ గదులు, విధుల్లో ఉన్న సిబ్బంది పనితీరు, డ్యూటీల కేటాయింపు, మహిళా సహాయక కేంద్రం, పలు రికార్డ్స్ పరిశీలించారు. పోలీస్ స్టేషన్ చుట్టూ ఆవరణ పరిశుభ్రంగా, పచ్చదనం ఆహ్లాదకరంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ల పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. పెండింగ్ కేసులలో విచారణ త్వరగతిన పూర్తి చేయాలని, కేసుల విచారణకు చేపట్టవలసిన విధానం గురించి దిశానిర్దేశం చేశారు. ఈ పోలీస్ స్టేషన్ ల పరిధిలో తరుచూ నమోదవుతున్న నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రధానంగా శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో రాజీపడకూడదని, చెడునడత గలిగిన వారిపై ప్రత్యేక నిఘా కొనసాగించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యధికంగా నేరాలు నమోదవుతున్న ప్రాంతాలలో అధికంగా గస్తీ నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. దొంగతనాల నివారణకు రాత్రి సమయాల్లో బీట్లు ఏర్పాటు చేసి నియంత్రించాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ సిబ్బందిని కేటాయించి వాటిని అరికట్టాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ఆకస్మిక తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. మహిళా పోలీసులతో మాట్లాడుతూ శక్తి యాప్, మహిళలపై జరిగే నేరాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, రోడ్డు భద్రతా నియమాలు, ఓటిపి ఫ్రాడ్స్, బహుమతుల పేరున జరిగే ఆన్లైన్ మోసాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని మరియు క్రికెట్ బెట్టింగులపై ప్రత్యేక దృష్టి సారించాలని,పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అందరితో మాట్లాడుతూ అందరి ఆరోగ్య పరిస్థితులను గూర్చి ఆరా తీశారు.వృత్తిపరంగా, ఆరోగ్యవరంగా, కుటుంబ వరంగా



ఏమైనా సమస్యలు ఎదుర్కొంటున్నది, మొదలైన విషయాలను వారితో ముఖాముఖి మాట్లాడారు. ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతూ ముందస్తు సమాచారాన్ని సేకరించాలన్నారు. క్రికెట్ బెట్టింగ్, శక్తి యాప్, మాదకద్రవ్యాలు, రోడ్డు భద్రత నియమాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలకు తెలియచేసి సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు.


వేసవి కాలం ఆరంభమై ఎండలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో పిర్యాదుదారులకు, పాదచారులు, పట్టణ ప్రజలు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారుల దాహం తీర్చేందుకు కొండేపి పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రకాశం జిల్లా ఎస్పీ గారు ప్రారంభించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక భాగంగా పోలీస్ స్టేషన్ కు వచ్చే వారిని మర్యాద పూర్వకముగా చూసి, వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.జిల్లా ఎస్పీ వెంట కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, కొండేపి సీఐ సోమశేఖర్, పొన్నలూరు ఎస్సై హనోక్, కొండేపి ఎస్సై ప్రేమ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.



## రాములోరి పెళ్లికి ముహూర్తపురాట

జీ.కే విధి అస్త్రం ప్రతినిధి : మండలంలోని జి కే వీధిలో శ్రీరామనవమి వేడుకలు పురస్కరించుకొని శుక్రవారం భక్తిశ్రద్ధలతో ముహూర్తపు రాట వేశారు.ఈ ఏడాది అత్యంత వైభవంగా శ్రీరామ వేడుకలు నిర్వహించడానికి ఉత్సవ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.సంప్రదాయబద్ధంగా స్వామివారిని ఊరేగింపు నిర్వహించి సీతారాముల కళ్యాణం జరిపించనున్నారు. ఈ వేడుకలు నాలుగు రోజులపాటు నిర్వహించడానికి ఏర్పాట్లు ముమ్మరం చేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గొర్ల వీర వెంకట్,గౌరవ అధ్యక్షురాలు ఎంపీటీసీ రీమల రాజేశ్వరి, సమరత సేవ ఫౌండేషన్ జిల్లా సహాయ మహిళా కన్వీనర్ లావణ్య,తెదేపా మండల అధ్యక్షుడు ముక్కల రమేష్ కుటమిటీ ప్రతినిధులు శోభన్. సురకత్తి రాము,నాడేల రాజారత్నం,భత్తుల రాజు పాల్గొన్నారు.

## కెజెపురంలో ఆలయంలో ఆకుచిలుక సందడి



అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో : అనకాపల్లి జిల్లా మాడుగుల మండలంలోని తేజపురం రామాలయంలో ఓ ఆకుచిలుక చేస్తున్న సందడి ఆసక్తి గొలుపుతోంది.ఆ రామచిలుక విన్యాసాలను వీక్షించేందుకు నివాసితులు ఎగబడుతున్నారు.అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం కస్బాజగన్నాధపురం లో శ్రీ సీతారాముల వారి మందిరాన ఆవిష్కృతమైన ఈ అపురూప దృశ్యం కనువిందు చేస్తోంది.గర్భగుడిలోనే అటుఇటూ తిరుగుతూ చక్కర్లు కొడుతోంది.దేవునికి నైవేద్యంగా సమర్పించిన పండ్లు,ప్రసాదాలను ఆరగిస్తూ ఎంచక్కా షికారు చేస్తోంది.

## అన్నదానం కార్యక్రమానికి దాతల విరాళం

దేవరాపల్లి, అస్త్రం న్యూస్ : రైవాడలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రతీ గురువారం జరుగుతున్న అన్నదానానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి తమ విరాళాలను అందజేస్తున్నారు. భక్తులు భోజనం చెయ్యడానికి అవసరమైన 50 స్టీలు కంచాలను ముషిడిపల్లి గ్రామానికి చెందిన సిరపురపు పైడం నాయుడు దంపతులతో పాటు వారి అల్లుడు. పరవాడకు చెందిన పైల శ్రీను, బాంధవి దంపతలు విరాళంగా అందజేశారు. తండారపు అప్పారావు అనే దాత 25 కేజీల వంట పాత్రను అందజేశారు. కాగా రైవాడ గ్రామానికి చెందిన కురుమూజు ఈశ్వర్రావు, ప్రభ దంపతుల సహకారంతో స్వామి వారి ఆలయ ప్రాంగణంలో గురువారం అన్నసమారాధన జరిగింది. వీరితో పాటు పలువురు దాతలు వస్తు, ధన రూపంలో అన్నదానానికి విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో షిర్డీసాయిబాబా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



6
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం 4-4-2025




## అంగన్వాడీ కార్యకర్తల ధ్రువపత్రాలు పరిశీలన

కొయ్యూరు అస్త్రం ప్రతినిధి : అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం కొయ్యూరు ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడి కార్యకర్తల యొక్క సర్టిఫికెట్స్, విద్యార్హత, ఆర్డర్ కాపీ తదితర ఒరిజినల్ ధ్రువపత్రాలను పరిశీలించినట్టు సి.డి.పి.ఓ. విజయకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యకర్తల వారీగా అన్ని రకాల ధ్రువపత్రాలు క్షుణ్ణంగా పరిశీలించినట్టు వివరించారు. అటుపై అంగన్వాడీ కార్యకర్తలు అందరితో ప్రత్యేకంగా సమావేశమై బాలసంజీవని యాప్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాను నాటుసారా రహితంగా మార్చడమే

# "నవోదయం 2.0" ఉద్దేశ్యం

## నాటుసారా తయారీపై టోల్ ఫ్రీ నెం : 14405 కు సమాచారమివ్వండి

### అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



అనకాపల్లి అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో : అనకాపల్లి జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా మార్చడమే నవోదయం 2.0 ప్రధాన ఉద్దేశ్యం అని, ఆ దిశగా జిల్లాలో సమూలంగా నటు సారాను నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ శాఖ అద్వర్యంలో నాటుసారా నిర్మూలనా కార్యక్రమం "నవోదయం 2.0" పై పోలీస్, అటవీ, పంచాయతి రాజ్, గిరిజన శాఖ లతో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాటుసారా రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా నాటుసారాను నిర్మూలించడానికి ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించింద న్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది సమన్వయ%శీ% చేసుకొని ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. అనకాపల్లి జిల్లా చుట్టూ చాలా జిల్లాల సరిహద్దు ప్రాంతాలను కలిగి వుండడంతో ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు మరింత సూక్ష్మ దృష్టిని సారించాలన్నారు. నవోదయం 2.0 పై ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా క్షేత్రస్థాయి సిబ్బంది ఈ కార్యక్రమం సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. గ్రామ, మండల స్థాయిలో కమిటీలను నియమించాలన్నారు నియమించ డంతోపాటు వారు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలను అవగాహన పరచాలన్నారు. నాటుసారా నిర్మూలనకు గ్రామస్థాయి కార్యాచరణ రూపొందించాలని సూచించారు, గ్రామాలు, పట్టణాలలో అవగాహన సదస్సులు, ముఖ్యంగా మహిళలతో ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నాటుసారా వినియోగం వల్ల కలిగే. ఆరోగ్య, సామాజిక, ఆర్థిక దుష్ప్రభావాలను వివరించాలని, నాటుసారా సేవించడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలన్నారు. రెండు నెలల పాటు నిర్వహించే ఈ కార్యక్రమం అమలుపై అన్ని అనుబంధ శాఖలు ప్రత్యేక దృష్టి సారించాల న్నారు. జిల్లా లో ఐ డి లిక్కర్ (అక్రమ స్వేదన మద్యం) పీడిత గ్రామాల జాబితాను ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించడం జరిగిందని, ఏ కేటగిరీలో 21 గ్రామాలు, బి కేటగిరిలో 45 గ్రామాలు, సి కేటగిరిలో 85 గ్రామాలను గుర్తించడం జరిగిందన్నారు, ఆయా గ్రామాల్లో నాటుసారాను నిర్మూలించి ప్రభుత్వ లక్ష్యం చేరుకునేలా పనిచేయాలన్నారు. మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసుకొని ఎమ్మార్వో అధ్యక్షతన నాటు సారా వల్ల దుష్ప్రభావాలపై సమావేశం నిర్వహించుకోవా లని తెలిపారు. నవోదయం 2.0 కార్యక్రమం ద్వారా అర్హులైన వారికి ప్రత్యామ్నాయంగా గొర్రెలు, ఆవులు పట్టించి ఇవ్వడం, దుకాణాలు, తదితర పనులతో ఉపాధి పొందేలా బ్యాంకు రుణాలు ఇప్పించేందు కు సహకరించడం జరుగుతుందన్నారు. నాటు సారా తయారీ, రవాణా విక్రయాలు కొనసాగించే వారిపై ఇక పై కఠిన చర్యలు ఉంటాయని, తొలుత తహశీల్ధారు వద్ద రూ. లక్ష పూచీకత్తుతో బైండోవర్ చేయడం జరుగుతుందన్నారు. తర్వాత ఏడాది పాటు బెయిల్ రాకుండా పిడి యాక్ట్ నమోదు అవుతుందన్నారు. కనుక ఈ నేరం చేసిన వారికి 8 సంవత్సరాలు జైలు శిక్షతోపాటు రూ 5 లక్షల వరకు జరిమానా విధించబడుతుంది. ప్రజలకు వివరించాలని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా నాటుసారా తయారుచేసినా, రవాణా చేసినా, నిల్వచేసినా, అమ్మకాలు జరిపినా 14405 టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేయవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ప్రధాన కూడలిలో నాటు సారా నిర్మూలన కార్యక్రమం పై విస్తృతంగా చిన్న సైజు హోర్డింగ్ లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ వృత్తి నుండి వారి కుటుంబాలను దూరం చేసి సమాజంలో గౌరవప్రదమైన ఉపాధి మార్గాలను వారికి కల్పించేలా ప్రభుత్వం కల్పించే సంబందిత రాయితీలను, పథకాలను అందేలా చర్యలు చేపట్టాలన్నారు. వచ్చే ఏడాది నాటికి జిల్లాను నాటుసారా రహితంగా మార్చే లక్ష్యంగా.. నాటుసారా నిర్మూలనపై క్షేత్రస్థాయిలో తనిఖీలు జరగాలని, సమావేశాలను జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. సమస్యాత్మకంగా ఉన్న గ్రామాల్లో నిర్వహించే సమావేశాలకు ఎస్హెచ్వోలు హాజరు కావాలన్నారు. గుర్తించిన ఏ, బీ, సీ కేటగిరీల గ్రామాలపై దృష్టి పెట్టాలని, జిల్లాను, రాష్ట్రాన్ని నాటుసారా రహితంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రతి ఒక్కరు పని చేయాలని ఆదేశించారు. గతంలో నాటుసారా తయారు చేసే వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించేలా చూడాలన్నారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ సూర్జిత్ సింగ్, జిల్లా ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ అధికారి వి సుదీర్, జిల్లా అటవీశాఖ అధికారి శామ్యూల్, జిల్లా అదనపు ఎస్పీ (క్రైమ్ ) మోహన్ రావు,జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నాగ శిరీషా, ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్లు, ఇతర జిల్లా అధికారులుపాల్గొన్నారు.





## అరకు జి సి సి ఎం ఎల్ ఎస్ పాయింట్,డిపోలు ఆకస్మిక తనిఖీ

### ఎపి ఫుడ్ కమిషన్ మెంబర్ : కాంతారావు

అస్త్రం ప్రతినిధి :- డుంబ్రిగూడ : అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వ్యాలీ మండల కేంద్రం లో పర్యవేక్షణ నిమిత్తం ఫుడ్ కమిటీ మెంబర్ కాంతారావు అకాస్మిక తనిఖీ చేపట్టారు. ముందుగా ఆయన షెడ్యూల్ ప్రకారం డి ఆర్ డిపోలు ఎండపల్లి వలస,చొంపి పద్మాపురం డీ ఆర్ డిపో లో ఉన్న నిత్యావసర సరుకుల నిలువలకు సంబందించిన రిజిస్టర్స్ తనిఖీ చేపట్టారు. అనంతరం ఆయనా మాట్లాడుతూ....డి ఆర్ డిపోల నిత్యవసర సరుకులు బియ్యం, పంచదార, పప్పు...ఐ సీ డీ ఎస్ ఎం డీ ఎం సరుకుల గడువు తేదీలను పరిశీలించారు. పంపిణీలు సకాలంలో చేయాలని ఎటువంటి లోపాలు కానీ బయట విక్రయాలు జరగకూడదని డిఆర్ డిపో డీలర్లను, ఎండియులను హెచ్చరించారు.అలాగే జిసిసి ఎం ఎల్ ఎస్ పాయింట్ ను తనిఖీ చేసి గోడౌన్ ఉన్న గ్రౌండ్ బ్యాలెన్స్ ను బుక్ బ్యాలెన్స్ లా స్టాక్ వివరాలను జిసిసి ఎం ఎల్ ఎస్ పాయింట్ ఇంచార్జ్ కోటేశ్వరరావు అడిగి తెలుసుకుని ఆయన గొడౌన్ నుంచి పంపించే విధానాన్ని తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. గడువు తేదీ ముగిసిన నిత్యవసర సరుకులను గోడౌన్లలో నుండి డిఆర్ డిపోలలో నుండి పంపిణీ చేయరాదని అలాగే నిలువ ఉంచరాదని హెచ్చరించారు.ఎం ఎల్ ఎస్.పాయింట్ పరిసరాల తో పాటు ఎదురుగ ఉన్న స్టాక్ బోర్డు ను కూడ పరిసలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ డిఎం గణేష్ కుమార్,తో పాటు ఉప తాసిల్దారులు ప్రశాంత్ కుమార్, అప్పలస్వామి.టెక్నీసియాన్ మహేష్ పాల్గొన్నారు.

### ఉగాది పురాష్కారం జనసైనికునికి సన్మానం: చెట్టి చిరంజీవి



డుంబ్రిగుడ, అస్త్రం ప్రతినిధి : అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం అరకువాలీ మండలం చొంపి గ్రామ జనసైనికుడు కిల్లో అర్జున్ గారికి ఉగాది పురస్కారాల్లో సాంస్కృతిక విభాగంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చేతులు మీదుగా ఉగాది పురస్కారం అందుకోవడం అభినందనీయమని అరకు జనసేన పార్టీ ఇంచార్జ్ చెట్టి చిరంజీవి అన్నారు. కార్యక్రమంలో భాగంగా ఈరోజు అరకు లోయలోని ఉషోదయ రిషార్ట్స్ లో జనసేన పార్టీ నాయకులు దుశాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముల్లంగి శ్రీనివాస్ రెడ్డి,మండల అధ్యక్షులు అల్లంగి రామకృష్ణ,సీదరి దనేశ్వరరావు, బలిజ కోటేశ్వరరావు పడాల్, మండల కార్యదర్శి డుంబేరి చిరంజీవి, జనసైనికులు సత్యనందం,అడారి ప్రదీప్ కుమార్, చిన్న తదితరులు పాల్గొన్నారు.





## జి కొత్తపల్లి, మంచాల గ్రామాల్లో

## ఉపాధి హామీ పనులు ప్రారంభం


చీడికాడ అస్త్రం ప్రతినిధి : మండలంలోని జి కొత్తపల్లి, మంచాల గ్రామాల్లో నూతన ఉపాధి హామీ పనులను గ్రామ ప్రజాప్రతినిధులు లాంఛనంగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. మంచాల గ్రామంలో సర్పంచ్ కసిరెడ్డి భాగ్యలక్ష్మి ఉపాధి హామీ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించగా, జి కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ కొల్లి సూర్యనారాయణ, ఎంపీటీసీ, వీఆర్పీ కొబ్బరికాయ కొట్టి పండ్లను ప్రారంభించారు. ఈ ఏడాది నూతనంగా గుర్తించిన ఉపాధి హామీ పనులను చేపట్టడంతో గ్రామాలకు మేలు జరగడమే కాకుండా ఉపాధి కూలీలకు ఉపాధి లభిస్తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది ఆయా గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## శ్రీరామనవమికి భద్రాచలానికి స్పెషల్ బస్సులు

కొవ్వూరు అస్త్రం ప్రతినిధి: కొవ్వూరు ఆర్టీసీ డిపో మేనేజర్ వైవివియన్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 6-4-2025అనగా ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా కొవ్వూరు డిపో నుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని 5-4-2025 శనివారం మధ్యాహ్నం నుండి కొవ్వూరు డిపో నుంచి భద్రాచలం కు స్పెషల్ బస్సులు నడపబడుతున్నాయని భక్తులందరూ ఈసదావకాశాన్ని వినియోగించుకోవాలని ఆర్టీసీని ఆదరించవలసిందిగా ఆయన కోరారు.

## కొయ్యూరులో అగ్ని ప్రమాదం

### మూడు లక్షల ఆస్తి నష్టం



కొయ్యూరు అస్త్రం ప్రతినిధి: అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం కొయ్యూరు గ్రామ నివాసి వంజరి వెంకటరమణ ఇల్లు గురువారం రోజు అగ్నికి ఆహుతికాగా తాటాకు ఇల్లు పూర్తిగా కాలి బూడిద అయింది. బీరువాలో ఉన్న నగదు బంగారం, వెండి కాలి బూడిదయింది. 15 క్వింటాల్ల ధాన్యం ఇంటిలో ఉన్న సామాగ్రి మొత్తం అగ్నికి ఆహుతి అయింది. ఈ సంఘటనలో సుమారు మూడు లక్షల ఆస్తి నష్టం జరిగిందని కుటుంబ సభ్యులు, స్థానిక సర్పంచ్ బాలరాజుకు, వీఆర్వో తెలియపరిచారు. సర్పంచ్, వీఆర్వో వచ్చి,కాలిపోయిన ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా వీఆర్వో మాట్లాడుతూ, సమస్యపై అధికారులకు తెలియపరుస్తానని తెలిపారు. వంజరి వెంకటరమణ భార్య శంకరమ్మ, నలుగురు కుమారులు కోడళ్ళు కట్టుబట్టలతో బయటపడ్డారు. ప్రభుత్వ మే బాధిత కుటుంబాన్ని ఆదుకోని ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

